రామచంద్రపురం ఎడిఏగా నాగకుమార్

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మండల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా బి.నాగకుమార్ బదిలీపై వచ్చారు. ఏలూరు జిల్లా చింతలపూడి నుంచి రామచంద్రపురం వచ్చిన ఆయన శుక్రవారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయనను మండల వ్యవసాయ అధికారి టివిఆర్.మణిదీప్, పలువురు అగ్రికల్చర్ అసిస్టెంట్లు కలిసి అభినందనలు తెలిపారు.

ఎడిఎ నాగకుమార్‌ను అభినందిస్తున్న ఎఒ మణిదీప్

రేషన్ కార్డుల జారీ ఎప్పుడో?

- కొత్త కార్డులు, ఇతర మార్పుల కోసం వినతుల వెల్లువ
- మొత్తం 37,195 దరఖాస్తులు
- కొత్త బియ్యం కార్డులకు 3,661
- సభ్యులుగా చేర్చుటకు 27,061

రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. కొత్త బియ్యం కార్డులు, మార్పులు, చేర్పులు, ఇతర సేవల కోసం వేలాది మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు. అర్హులైన పేదలకు బియ్యం కార్డులు జారీ చేసేందుకు గత నెల ఏడో తేదీ నుంచి ప్రభుత్వం దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించిన విషయం తెలిసిందే. కొత్త కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునామా మార్పు, రైస్ కార్డు విభజన, కార్డు సరెండర్, ఆధార్ సరిచేయడం వంటి అంశాలకూ అవకాశం కల్పించడంతో సచివాలయాల్లో తమ వివరాలను నమోదు చేసుకుంటున్నారు. దరఖాస్తు దారుల నుంచి వచ్చిన వినతులను తహాశీల్దార్లు పరిశీలించి అర్హులైన వారితో జాబితాలను ప్రభుత్వానికి పంపుతున్నారు.

ప్రజాశక్తి - రాజోలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీలకు రేషన్ కార్డు తప్పనిసరి అయింది. ఇల్లు, ఇంటి స్థలం మంజూరు వంటి అంశాలకూ కార్డు అవసరమవుతోంది. ఐదేళ్లుగా కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. దీంతో కుటుంబ సభ్యుల చేర్పులు, తొలగింపుతో పాటు చిరునామాల మార్పు సవరణలకూ అవకాశం లేకుండా పోయింది. వీటితోపాటు కొత్తగా పెళ్లై, కుటుంబం నుంచి విడిగా ఉంటున్న వారు రేషన్‌కార్డుకు నోచుకోలేకపోయారు. ప్రభుత్వం గత నెల ఏడో తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులు, ఇతర అంశాలకు వెబ్‌సైట్‌ను తెరిచింది. దీంతో అధిక సంఖ్యలో దరఖాస్తులు



వస్తున్నాయి. జిల్లాలో ఉన్న 515 గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఈ ప్రక్రియ సాగుతోంది. రేషన్ కార్డుల జారీ, మార్పులు, చేర్పుల కోసం ప్రభుత్వం అవకాశం కల్పించడంతో ఉద్యోగం, ఉపాధి, వ్యాపారాల కోసం ఇతర ప్రాంతాల్లో నివాసముంటున్న వారు తమ సొంత గ్రామాలకు చేరుకుని దరఖాస్తు చేసుకుంటున్నారు. పలురకాల సేవలకు దరఖాస్తులు జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 37,195 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో సభ్యుల చేరిక కోసమే అధిక సంఖ్యలో దరఖాస్తులు చేరాయి. 27,061 మంది తమ కుటుంబ సభ్యులను కార్డులో చేర్చాలని విన్నవించారు. వాటిలో కొత్త బియ్యం కార్డుల కోసం 3,661 మంది దరఖాస్తు చేసుకున్నారు. బియ్యం కార్డు విభజన కోసం 3,335 దరఖాస్తులు అందాయి. కుటుంబ సభ్యుల తొలగింపు కోసం 1073 మంది దరఖాస్తు చేసుకున్నారు. బియ్యం కార్డులో చిరునామా మార్పు కోసం 1,582 మంది, ఆధార్ అనుసంధానంలో దొర్లిన తప్పిదాలను సరిచేయాలంటూ 428 మంది దరఖాస్తు చేసుకున్నారు. 3,336 మంది కొత్తగా బియ్యం కార్డులుసచివాలయాల ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో అర్హత ఉన్న వాటిని పరిశీలించి అప్రూవల్ చేయనున్నారు.మిగిలిన వాటిని తొలగించనున్నారు. మొత్తం 37,195 దరఖాస్తులను విఆర్ఒలు పరిశీలించి తదుపరి పరిశీలన కోసం తహాశీల్దార్లకు పంపుతున్నారు. కొత్త కార్డుల జారీ ఎప్పుడో. కొత్త బియ్యం కార్డులు, ఇతర మార్పుల కోసం దరఖాస్తు చేసిన వారు ప్రభుత్వం వాటిని ఎప్పుడు మంజూరు చేస్తుందా అని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. కార్డుల జారీకి ప్రభుత్వం నిర్దిష్ట గడువును విధించకపోవడంతో నెలన్నర రోజులుగా సచివాలయాలకు దరఖాస్తులు వస్తూనే ఉన్నాయి. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను సాగదీయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. గత సంవత్సరం కాలంగా అర్హులైన వారు రేషన్‌కు నోచుకోలేకపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వచ్చే నెల నుంచి సరకులు అందేలా చూడాలని అంతా కోరుతున్నారు.

ఒంటరి మహిళకు సంబంధించి స్పష్టత కరువు..!

కొత్త రేషన్‌కార్డుల ప్రక్రియ సాగుతుండడంతో ఒంటరి మహిళలు దరఖాస్తులు చేసుకునేందుకు వెళ్తున్నా నిరాశే మిగులుతోంది. ముఖ్యంగా వివాహమై భర్తకు ఏళ్ల తరబడి దూరంగా ఉంటున్న ఒంటరి మహిళలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ జరగడం లేదు. విడాకులకు సంబంధించి న వివరాలు ఉండాలంటూ చెబుతున్న పరిస్థితి నెలకొంది. భర్త నుంచి దూరమయ్యే అనేక మంది మహిళలు ఒంటరిగా పిల్లలతో జీవిస్తున్నారు. విడాకుల కోసం తిరగలేక, ఆర్థిక స్తోమత లేక అలానే ఉండిపోయారు. అలాంటి ఒంటరి మహిళలకు కొత్త రేషన్‌కార్డులకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించకుండా ఆంక్షలు విధించడం ఏంటన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.జిల్లాలో 5 లక్షల 37 వేల మంది కార్డుదారులు ఉన్నారన్నారు. 926 చౌకదారుల దుకాణాల ద్వారా ప్రతినెల రేషన్ సరుకులు సరఫరా జరుగుతుంది.

ప్రభుత్వ లాంఛనాలతో కానిస్టేబుల్ అంత్యక్రియలు

ప్రజాశక్తి - ఆలమూరు

విధి నిర్వహణలో భాగంగా మండల కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ బ్లెస్సెన్ జీవన్(34) ఈ నెల 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన మృతదేహానికి శుక్రవారం ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈయన ప్రస్తుతం కానిస్టేబుల్ గా ఆత్రేయపురం పోలీస్ స్టేషన్లో ఐడి పార్టీలో పని చేస్తున్నారు. అయితే బుధవారం రాత్రి ఆలమూరు ఎస్ఐ అశోక్, మరో కానిస్టేబుల్ స్వామితో కలిసి డ్రైవర్ రమేష్‌ను తీసుకుని ఒక గంజాయి కేసులోని నిందితులను చేధించేందుకు హైదరాబాద్ వెళ తుండగా మార్గం మధ్యలో కోదాడ మండలం దుర్గాపురం వద్దకు వచ్చేసరికి గురువారం వేకువ జామున రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎస్ఐ అశోక్ తో పాటుగా కానిస్టేబుల్ బ్లెస్సెన్ జీవన్ అక్కడికి అక్కడే మృతి చెందిన విషయం విధితమే. గురువారం రాత్రి సిఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో మృతదేహాలను బంధువులకు అప్పగించారు. బ్లెస్సెన్ జీవన్ బంధువులు, స్నేహితులు, అధికారులు సందర్శనార్థం మృతదేహాన్ని వారి స్వగృహంలో ఉంచారు. ఈ మేరకు వారంతా జీవన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. శుక్రవారం ఉదయం స్థానిక ఏటిగట్టు సమీపాన ఉన్న గౌతమి గోదావరి నది ఒడ్డున ఉన్న క్రైస్తవ శ్మశాన వాటికలో బ్లెస్సెన్ జీవన్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. ఈయనకు తల్లి, ఇద్దరు కవల సోదరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళి మోహన్, సిఐలు విహెచ్.విద్యాసాగర్, ఎం.శేఖర్‌బాబు, పోలీస్ సిబ్బంది, పలువురు నాయకులు, గ్రామస్తులు, స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీసు లాంఛనాలతో కానిస్టేబుల్ జీవన్ అంత్యక్రియలు

గెయిల్ హామీల అమలుకు పోరాటం

ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

ప్రజాశక్తి -మామిడికుదురు

గెయిల్ విస్ఫోటం తో నగరం గ్రామ అభివృద్ధికి ఇచ్చిన 11హామీలు అమలుకు అవసరమైతే పోరాటం చేస్తానని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు నగరంలో 2014 జూన్ 27న జరిగిన పేలుడుజరిగి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా శుక్రవారం నగరం గ్రామాభివృద్ధి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు జాలెం సుబ్బారావు అధ్యక్షతన సంస్మరణ సభలో ఎంఎల్ఎ మాట్లాడారు. 22 మంది మృతుల పేరిట ఏర్పాటు చేసిన పైలాను ఎంఎల్ఎ ఆవిష్కరించారు. మృతుల చిత్ర పటాలతో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గ్రామాభివృద్ధికి గెయిల్ అధికారులు అర కొరగా నిధులు ఇచ్చి చేతులు దులుపుకున్నారని, చేపట్టిన పనులేవీ ఆశించిన సాయిలో పూర్తి కాలేదని స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో గెయిల్ ఇచ్చిన 11 హామీల మేరకు నిధులు మంజూరు చేసేలా చూడాలని విన్నవించారు ఈ అంశాలను గెయిల్ తో పాటు సంబంధిత అధికారులు, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా కార్యాచరణ చేస్తానని ఎంఎల్ఎ తెలిపారు ఈ కార్యక్రమంలో నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి, లూటుకుర్రు సర్పంచ్ ఆడబాల తాత కాపు, మండల టిడిపి అధ్యక్షుడు బోనం బాబు, మండల జనసేన అధ్యక్షుడు జాలెం శ్రీనివాస రాజా తదితరులు పాల్గొన్నారు.

గెయిల్ విస్ఫోటనంలో మృతుల చిత్రపటం వద్ద ఎంఎల్ఎ గిడ్డి నివాళి

దళితవాడల్లో తాండవిస్తోన్న అపరిశుభ్రత

ఆత్రేయపురం పెద్ద పేటలో డ్రెయినేజీలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ఉచ్చిలి, ఆత్రేయపురం దళితవాడలో అపరిశుభ్రత తాండవిస్తోంది. చర్యలు చేపట్టాల్సిన పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో డ్రెయినేజీలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. పంచాయతీ అధికారులు కానీ, పాలకులు కానీ శాశ్వతంగా అపరిశుభ్రత నిర్మూలన పనులు చేపట్టడం లేదు. దీంతో దళితవాడలో వాసులు అనారోగ్య పాలవుతున్నారు. ఆత్రేయపురంలో అగ్రహారం నుంచి పెదపేట మీదుగా ఉన్న డ్రెయినేజీ ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తతో నిండిపోయి ఉంటుంది. ఉచ్చిలి అంబేద్కర్ బొమ్మ సెంటర్ నుంచి జంగాల పేట వరకు డ్రెయినేజీ ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. పంచాయతీ అధికారులు, పాలకవర్గం సభ్యులు దృష్టి సారించి ఈ డ్రెయినేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి మురుగనీరు ముందుకు సాగేలా చర్యల చేపట్టాలని దళితపేటల వాసులు కోరుకుంటున్నారు.

ఉచ్చిలి దళితపేటలో చెత్త, వ్యర్థాలు

ఫీజుల దోపిడీని అరికట్టాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ప్రయివేటు పాఠశాలలో ఫీజులు దోపిడీ అధికంగా ఉందని దాన్ని నియంత్రించాలని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. రామచంద్రపురం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు అంబటి భవాని అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఎంపి బోస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తారని, ప్రయివేటు పాఠశాలల్లో అర్హతలు లేని ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారని, మండల విద్యాశాఖ అధికారులు ప్రయివేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వివరాలు సేకరించాలన్నారు. తరుచుగా ప్రయివేటు పాఠశాలలను తనిఖీలు నిర్వహించాలన్నారు. ఆ అధికారం ఉన్నప్పటికీ అధికారులు సద్వినియోగం చేసుకోవట్లేదని వివరించారు. మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ మండలంలోని ప్రయివేటు పాఠశాలలో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని మండల విద్యాశాఖ అధికారులు వీటిని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు పాఠశాలల్లో పుస్తకాల అమ్మకూడదన్న నిబంధనం ఉన్నప్పటికీ పుస్తకాలన్నీ ప్రయివేటు పాఠశాల లోనే విక్రయిస్తున్నారని అన్నారు. దీంతో పాటుగా దుస్తులు, బ్యాగులు, షూస్ సైతం వాళ్ల దగ్గరకు విద్యార్థులు తల్లిదండ్రులు కొనుగోలు చేయవలసి వస్తుందని వీటిని వెంటనే నియంత్రంచాలని సభ్యులు ఎంఇఒ టి.వీర రాఘవరెడ్డిని ప్రశ్నించారు. దీనిక ఆయన సమాధానం ఇస్తూ త్వరలో ప్రయివేటు పాఠశాలల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి దీనిపై మాట్లాడుతామన్నారు. సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నప్పటికీ అధిక శాతం తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలలను ఆశ్రయించడంతో ఫీజులు వసూళ్లు అధికమయ్యాయని ప్రభుత్వ పాఠశాలలను ఉపయోగించుకోవాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రాహుల్ మాట్లాడుతూ మంచినీటి సమస్య ఉన్న గ్రామాల్లో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీరు అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. అయితే పలు గ్రామాల్లో జలజీవన్ మిషన్ అమలు కాలేదు అని, మంచినీళ్ల లేనిచోట అసలు పనులు ప్రారంభించలేదని పలువురు ఎంపిటిసి సభ్యులు ప్రశ్నించారు. ఇప్పట వరకు చేసిన పనులకు బిల్లులు రాకపోవడం వల్ల మిగిలిన పనులు మందకొడిగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ సుంకర రాంబాబు మాట్లాడుతూ కేంద్రం ఈ ఏడాది కేటాయించిన 14,300 ఇళ్లలో కొన్ని మన మండలానికి వచ్చాయన్నారు. పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు రెవెన్యూ శాఖ లంచాలు తీసుకుంటున్నారని వాటిని అరికట్టాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బోస్

సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలి

మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు అధికారులు విధిగా హాజరుకావాలని హాజరుకాని ఉద్యోగులపై చర్యలు చేపట్టాలని దీనిపై నోటీసులు జారీ చేయాలని మండల అభివృద్ధి అధికారి ఆశాజ్యోతికి ఎంపీ బోస్ సూచించారు. సమావేశానికి వ్యవసాయ అధికారి టివిఆర్.మణిదీప్, ద్రాక్షారం ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ రత్న సుధ, పలు శాఖల అధికారులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు హాజరయ్యారు.

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - రామచంద్రపురం

అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.

రామచంద్రపురం పట్టణంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ ను మంత్రి సుభాష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతు బజార్లో విక్రయిస్తున్న కూరగాయలు, నిత్యావసర సరుకులు నిర్వహణ తదితరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం చేస్తున్న రైతులు వద్దకు వెళ్లి బాగున్నారా.. మీ వ్యాపారాలు ఎలా సాగుతున్నాయి.. రైతు బజార్లో సౌకర్యాలు అన్నీ బాగున్నాయా.. అంటూ మంత్రి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 80 లక్షల నిధులు వెచ్చించి 28 షాపులతో రైతు బజార్ నిర్మించి, ప్రజలకు అందుబాటు ధరల్లో కూరగాయలు ఉండాలని వీటిని ప్రారంభించామన్నారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన, తాజా కూరగాయలు అమ్ముకునే విధంగా రైతు బజార్ ఏర్పాటు చేశామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు బజార్ ఏర్పాటు పట్ల రైతులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి వివరించారు. రైతు బజార్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలోని రైతు బజార్ పరిశీలిస్తున్న మంత్రి సుభాష్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

ప్రజల సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సుభాష్ అన్నారు. శుక్రవారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక- ప్రజా దర్బార్ నిర్వహించి వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నియోజవర్గంలోని పలు గ్రామాల ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వినతి పత్రాలు అందించారు.

కిట్లు పరిశీలిస్తున్న జిల్లా అబ్జర్వర్ అబ్దుల్ ఘని

విద్యా మిత్ర కిట్లను పారదర్శకంగా అందజేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

విద్యార్థులకు పంపిణీ చేసే కిట్లను పారదర్శకంగా అందజేయాలని జిల్లా అబ్జర్వర్ అబ్దుల్ ఘని అన్నారు. 2025 - 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం తరపున అందించనున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. మండలంలోని కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని స్టాక్ పాయింట్ వద్ద సిఎంఒ సుబ్రహ్మణ్యంతో కలిసి విద్యార్థులకు యూనిఫాం, బూట్లు నాణ్యతను పరీక్షించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. మండల విద్యాశాఖ అధికారులు బి.అప్పాజీ, పి.సుబ్బరాజు, సిఆర్ఎంటిలు, పార్ట్ టైం ఇనెస్పెక్టర్లకు పలు సూచనలు జిల్లా అబ్జర్వర్ అబ్దుల్ ఘని అందజేశారు.

రైతులకు పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలం లోని వీరవల్లిపాలెం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న పశువుల దాణాను శుక్రవారం సర్పంచ్ సలాది బుచ్చిరాజుతో కలిసి కూటమి నాయకులు చేతులు మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అడపా వెంకట నాగభూషణం, మాజీ ఎంపిపి సలాది పుల్లయ్య నాయుడు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పశువుల దాణా పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

ఎంపిడిఒ తులసికృష్ణకు అభినందనలు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన భూపతిరాజు తులసి కృష్ణను శుక్రవారం గ్రామపంచాయతీ కార్యదర్శులు అభినందించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ తులసి కృష్ణకు వారు దుశ్శాలువాలు కప్పి పుష్ప గుచ్ఛాలు అందజేసి సత్కరించి అభినందనలు తెలిపారు. అభినందించిన వారిలో ఇఒపిఆర్‌డి, పిఎస్.రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు పెట్టా నాగేశ్వరరావు, అడబాల శ్రీరామచంద్రమూర్తి, బి.గోవిందరావు, డి.బాల బాలాజీ, మునిపాటి పోసి బాబు, ఎండి షెహన్‌షా, ఆకుల సాయి గణేష్, దంగేటి శివప్రసాద్, ఎస్.రాజ్‌కుమార్, కె.విజయనాగసాయికుమార్, డి.నాగ ధనసుమ, కె.స్పందన, సిహెచ్ ఎస్ఎం.లక్ష్మి తదితరులు ఉన్నారు.

ఎంపిడిఒ తులసి కృష్ణను సత్కరించిన పంచాయతీ కార్యదర్శులు

పోస్ట్ ఆఫీస్ వీధి దుస్థితి

రోడ్డు ఇలా.. నడిచేదెలా..

బురదమయంగా పోస్ట్ ఆఫీస్ వీధి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండల కేంద్రం ఆత్రేయపురం బండారు కాలనీకి వెళ్లే ప్రధాన మార్గం పోస్ట్ ఆఫీస్ వీధికి ఏళ్ల తరబడి సమస్య ఉన్న మోక్షం కలగడం లేదు. వర్షం వస్తే చాలు బురదమయంగా మారడంతో ప్రజలు ఈ రోడ్లో ప్రయాణించాలంటే నానా అవస్థలు పడుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం వస్తే ఈ రోడ్డు దుస్థితి ఇంతే కొద్దిపాటి వర్షానికి బురదమయిందా మారి చుక్కనీరు కూడా ముందుకెళ్లే దారి లేక బండారు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఈ రోడ్లో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికి రోడ్డు చెరువును తలపిస్తోంది. దీనికి తోడు మురుగునీరు రోడ్లపైకి చేరడంతో దుర్వాసన వెదజల్లుతోంది. ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలతో రోడ్డు నిర్మించేందుకు ఇటీవల ఎంఎల్ఎ బండారు సత్యానంద రావు శంకుస్థాపన చేశారు.

కార్టూ'నిజం'

పాలన వదిలేసి కక్ష సాధింపులు

ఏటిగట్టు భూములను సర్వే చేయాలి

ప్రజాశక్తి - కాట్రేనికోన

గచ్చకాయలపోర నుండి బలుసు తిప్ప వరకు ఉన్న ఏటుగట్టు భూములను పూర్తిస్థాయిలో సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని ఇరిగేషన్ శాఖ ఎస్ఇ కె.గోపీనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సిబ్బందితో కలిసి మండలంలోని కాట్రేనికోన శివారు సత్తమ్మ చెట్టు ప్రాంతంలోని ఉన్న అవుట్ పాల్ స్లూయిజ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు స్లూయిజ్ శిథిలం కావడంతో ఉప్పునీరు దీని గుండా పంట పొలాల్లోకి ప్రవహించడంతో పంట పొలాలు పాడైపోతున్నాయని ఆవేదన చేశారు. దీనిపై స్పందించిన గోపీనాథ్ మాట్లాడుతూ అక్టోబర్ నెలలోపు ఏటుకట్టు ఆక్రమణలు తొలగింపు పనులు చేపట్టి ఏటిగట్టు భూములను సర్వే చేసి పూర్తి స్థాయిలో గట్టును పటిష్టం చేస్తామన్నారు. గచ్చకాయల పోర నుండి బలుసు తిప్ప వరకు సుమారు 25 కిలోమీటర్ల టైడెల్ బండ్ విస్తీర్ణం ఉంటుందని తెలిపారు. దీనితోపాటు సత్తమ్మ చెట్టు, దొంతుకూరు గ్రామాల్లో ఉన్న అవుట్ పాల్ స్లూయిజ్లను నూతనంగా నిర్మించి ఉప్పునీరు పంట పొలాల్లోకి రాకుండా అడ్డుకట్ట వేస్తామని తెలిపారు. ఆయన వెంట ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె వెంకటేశ్వరరావు ఎఇ పవన్ కుమార్ కాట్రేనికోన డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ ఆకాశం శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ రాజేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు వెంకటరమణ, పెన్నమరాజు రంగరాజు, నాయకులు విత్తనాలు బుజ్జి శీలం సూర్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

శిథిలమైన ఔట్‌ఫాల్ స్లూయిజ్ ను పరిశీలిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు

చెత్త సేకరణపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

గ్రామాల్లో తడి చెత్త, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించడం ద్వారా సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని రామచంద్రపుర డివిజనల్ పంచాయతీ అధికారి, ఎంపిడిఒ ఎ.రాజు పిలుపునిచ్చారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎపిఎం ఎం.ధనరాజు అధ్యక్షతన శుక్రవారం జరిగిన డ్వాక్రా యానిమేటర్లు, సమాఖ్య సభ్యుల సమావేశానికి ఎంపిడిఒ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల వెలుగుశాఖ సహకారంతో అర్హులైన మహిళలందరూ డ్వాక్రా రుణాలు తీసుకోవాలని, అదేవిధంగా సక్రమంగా చెల్లించాలని ఎంపిడిఒ రాజు, ఎపిఎం ధనరాజు కోరారు. అనంతరం గ్రామాల వారీగా స్త్రీనిధి, సిఐఎఫ్, ఉన్నతి బకాయిల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికవరిని పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో మహిళా శక్తి సంఘాలను పటిష్ట పరచాలన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్నీ ప్రజలకు చేరవేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య కోశాధికారి యర్రంశెట్టి చంద్రకళ, సిఎ ఎం.నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ రాజును సత్కరిస్తున్నఎపిఎం ధనరాజు, విఒఎలు

ఎంపిడిఒకు ఘన సత్కారం

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎ.రాజుకు మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. యోగా డే కార్యక్రమాలను ప్రజలలోకి వేగవంతంగా తీసుకుని వెళ్లి అవగాహన కల్పించిన సేవలకు గాను గుర్తింపుగా జిల్లా ఉత్తమ సేవాఅవార్డు కలెక్టర్ మహేష్ కుమార్, జెసి నిశాంతి చేతుల మీదుగా అందుకున్న విషయం విదితమే. దీంతో ఎపిఎం ఎం.ధనరాజు సమక్షంలో మహిళ సమాఖ్య వివోఏలు డ్వాక్రా సంఘాల నేతలు దుస్సాలువాలు కప్పి సత్కరించి అభినందించారు.

శిథిలావస్థలో మసకపల్లి లాకులు

- పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోని వైనం
- అధికారుల ప్రతిపాదనలు బుట్టదాఖలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

1879లో నిర్మించిన మసకపల్లి లాకులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని మసకపల్లి లాకులు శిథిలావస్థకు చేరకున్నాయి. గత పదేళ్లుగాఈ లాకులకు మరమ్మతులకు నోచుకోవడం లేదు. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారుతున్నా...ఈ లాకుల వైపు కన్నెత్తి చూడటం లేదు. అధికారులు రూపొందించిన మరమ్మతుల ప్రతిపాదనలు బుట్టదాఖలు అవుతున్నాయి.

1879లో నిర్మించిన ఈ లాకులు ఇప్పటికీ సుమారు 2 వేల ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నాయి. లాకుల తలుపులు తుప్పు పట్టి నీటి నిల్వకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో పాటుగా లాక్ గేట్లు పాతబడి పోయాయి. లాకులపైన ఉన్న రహదారికి పెద్ద రంధ్రం ఏర్పడి ప్రమాద భరితంగా మారింది. మసకపల్లి నుంచి బ్రహ్మపురి, బట్లపాలిక, పెదలంక, పిల్లంక మీదుగా తాళ్లరేవు వరకు ఉన్న వేలాది ఎకరాల ఆయకట్టు ఈ లాకులపైనే ఆధారపడి ఉన్నాయి.

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో తొలకరి సీజన్ ఉపందుకుంది. ఈ లాకులపై నుంచి దంగేరు, వాసాలరేవు, కొత్తకోట, రాజు వేరి, రామ ఘట్టాలకు వెళ్లే ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ లాకులపై ఉన్న రహదారి పూర్తిగా పాడై గోతులు ఏర్పడి ప్రమాదభరితంగా ఉండటంతో రాత్రి సమయంలో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇక అప్పట్లో నిర్మించిన క్వార్టర్‌లు పూర్తిగా పాడై శిథిలావస్థకు చేరుకోవడంతో వీటిలో నివాసయోగ్యంగా ఉండకపోవడంతో ఇక్కడ ఎవరు నివసించడం లేదు.

2023లోనే ప్రతిపాదనలు పంపాం

మసకపల్లి లాకులు, రోడ్డు, క్వార్టర్ల మరమ్మతులకు 2023లోనే రూ.50 లక్షలతో అంచనాలు వేసి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశాం. రామచంద్రపురం మండలంలోని వెళ్ల లాకులకు రూ.కోటి, ఎర్రపోతవరం లాకులకు రూ.కోటి అంచనాలు వేశాం. అయితే 2023 నుంచి ఇప్పటి వరకూ నిధులు మంజూరు కాకపోవడంతో మరమ్మతు పనులు చేయ లేదు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయితే మరమ్మతులు చేపడతాం. **-వెలగా రామకృష్ణ, డిఇ, ఇరిగేషన్**

అధికారుల ప్రతిపాదనలు బుట్టదాఖలు

మసకపల్లి లాకులతోపాటు, రహదారులు, సిబ్బంది క్వార్టర్ల మరమ్మతులకు 2023లో అధికారులు ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి నివేదించారు. సుమారు రూ.కోటితో అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఆ ప్రతిపాదనలను గత ప్రభుత్వం బుట్టదాఖలు చేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తియినా నేటికీ ఆ ప్రతిపాదనలకు మోక్షం కలగడం లేదు.

శిథిలావస్థలో ఉన్న క్వార్టర్స్

తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

మసకపల్లి లాకులకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లాకుపై ఉన్న రహదారికి పడిన రంధ్రాన్ని పూడ్చి ప్రమాదాలు నివారించాలని, శిథిలావస్థలో ఉన్న క్వార్టర్‌లను ఆధునికీకరించి ఇక్కడ సిబ్బంది నివాసం ఉండేలాగా చర్యలు చేపట్టాలని పరిసర ప్రాంతాల రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై 11 మందికి జరిమానా

ప్రజాశక్తి-తుని

తుని పట్టణంలో శుక్రవారం సిఐ ఎం.గీతా రామకృష్ణ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా 11 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లుగా గుర్తించి వీరిని అరెస్ట్ చేసి తుని కోర్టుకు తరలించినట్టు తెలిపారు. ఫస్ట్ క్లాస్ జ్యూడీషియల్ కోర్టు జడ్జి వీరికి ఒక్కొక్కరికీ రూ.10,000 వేల చొప్పున 11 మందికి 1,10,000 కోర్టు జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు డ్రైవింగ్ చేస్తూ విలువైన ప్రాణాలను పోగొట్టుకోవద్దని, ప్రజలకు అవగాహన కల్పించారు.

గంటల వ్యవధిలో తప్పి పోయిన మహిళ ఆచూకీ

ప్రజాశక్తి - జగ్గంపేట

గంటల వ్యవధిలోనే తప్పిపోయిన మహిళ ఆచూకీని కనుగొన్నారు జగ్గంపేట పోలీసులు. స్థానిక నెహ్రూ కాలనీకి చెందిన ఒక మహిళ ఇంటిలో వారిపై కోపగించి శుక్రవారం బయటకు వెళ్లిపోయింది. సాయంత్రం 6 గంటల సమయంలో బంధువులు జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు స్పందించి నాలుగు టీములను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. ఆమె ఆచూకీ కనుగొని ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రాత్రి 9 గంటలకు తల్లిదండ్రులకు అప్పగించారు.

టవర్ నిర్మాణం వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

ఆవాసాల మధ్య సెల్ టవర్ వద్దు

ప్రజాశక్తి - నల్లజర్ల

ఇళ్ల మధ్య సెల్ టవర్ నిర్మాణాలను ఆపాలని సింగరాజుపాలెం గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఊరి మధ్యలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ పనులను ఆపాలని గ్రామస్తులు శుక్రవారం పనిప్రాంతంలో ఆందోళన చేశారు ఇళ్లకు దూరంగా సెల్ టవర్ నిర్మించుకోవాలన్నారు. గత ప్రభుత్వ హాయాంలో సెల్ టవర్ పనులను అడ్డుకోగా అప్పట్లో పనులు నిలిపి వేశారని తెలిపారు. తిరిగి మరలా ఇప్పుడు అదే చోట పనులు ప్రారంభిస్తున్నారన్నారు. ఈ టవర్ పరిసర ప్రాంతాలోక్ల చాలామంది హృద్రోగులు, వృద్ధులు, వివిధ రకాలైన వ్యాధులు కలవారు ఉన్నారన్నారు. వెంటనే గ్రామ కార్యదర్శి కల్పించుకుని పనులు నిలిపి వేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వి.వెంకటేష్, బోయపాటి శేషు, గద్దె శ్రీను, దొండపాటి నాని, అనపర్తి చిన్న. తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న బత్తుల వెంకట లక్ష్మి

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి - సీతానగరం

వివిధ అనారోగ్య కారణాలతో చికిత్సల అనంతరం సిఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకున్న బాధితునికి మంజూరైన చెక్కు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి శుక్రవారం అందించారు. బొబ్బిల్లంక గ్రామానికి చెందిన ఏలేటి సాంబశివరావుకి రూ.15వేల చెక్కును అందజేశారు. చెక్కులను అందుకున్న బాధిత కుటుంబాలు ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

సిబ్బంది లేక వెలవెలబోతున్న పశువుల ఆసుపత్రి

సిబ్బంది లేక పాడి రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు పశువుల ఆసుపత్రిలో సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నామని పాడి రైతులు చెబుతున్నారు. ఈ సందర్భంగా పాడి రైతులు గారపాటి వెంకటసుబ్బారావు, జట్టా సుబ్బారావు, ఈడుపుగంటి సత్యనారాయణ మాట్లాడారు. చాగల్లు పశువుల ఆసుపత్రికి ప్రతి రోజూ 20 నుంచి 30 వరకూ కేసులు వస్తాయన్నారు. ఈ ఆసుపత్రిలో ప్రస్తుతం వెటర్నరీ డాక్టర్ ఒక్కరు మాత్రమే అన్ని పనులు నిర్వహిస్తున్నారు అని తెలిపారు. ఆయన ఏదైనా మీటింగ్, లేదా అత్యవసర కేసుల నిమిత్తం బయటకు వెళ్తే ఆ రోజు ఆసుపత్రిలో సేవలు అందట్లేదన్నారు. సిబ్బంది లేక ఆయన వచ్చే వరకూ వేచి ఉండాల్సి వస్తుందని రైతులు తెలిపారు. మండల ఆసుపత్రికి వెటర్నరీ అసిస్టెంట్, అటెండర్, మీనానగరం సచివాలయ యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీరిని నియమిస్తే ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

ఆక్రమణల తొలగింపు.. పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

టేకి గ్రామంలో సాగు భూములు ముంపునకు కారణమైన రేణిగుంట మైనర్ డ్రెయిన్ ఆక్రమణలను తొలగించి పూడికతీత పనులు శుక్రవారం చేపట్టారు. ఆ శాఖ డిఇ పోచారావు, ఎఇ వీరబాబు మాట్లాడుతూ ఇటీవల కొత్తగా ఎన్నికైన నీటి సంఘాల ఛైర్మన్ల ఆధ్వర్యంలో డ్రెయిన్ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రేణిగుంట డ్రెయిన్‌పై ఉన్న ఆక్రమణ దారులకు పంచాయతీ ద్వారా నోటీసులు అందించారన్నారు. ఈ డ్రెయిన్ వల్ల ప్రతి ఏటా సుమారు 300 ఎకరాలు పంట నీట మునిగి పాడై పోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షులు కోరపాటి రాంబాబు, కార్యదర్శి శ్రీనివాస్, విఆర్ఒలు, రైతులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి - మామిడికుదురు

దాతకు స్వామి వారి చిత్రపటం అందిస్తున్న సత్యనారాయణ

అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ దేవస్థానంలో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు పెదపట్నం లంక వాసులు కొమ్ముల వెంకటలక్ష్మి మంగతాయారు కుటుంబ సభ్యులు రూ.10,116 విరాళం అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. వారికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి స్వామి వారి చిత్రపటం అందజేశారన్నారు.

మండపేటలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - మండపేట

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రజా సమస్యలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటునట్లు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆయన నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేలా కృషి చేయనన్నట్లు తెలిపారు. పలు సమస్యలపై వినతులు వచ్చాయన్నారు. అన్ని అంశాలపై సంబంధిత శాఖలతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఎ తెలిపారు.

కళ్యాణ మండపం ప్రారంభం

మారేడుబాక మావుళ్ళమ్మ అమ్మవారి జాతర సందర్భంగా రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు శుక్రవారం మావుళ్లమ్మను దర్శించుకున్నారు. అనంతరం మావుళ్లమ్మ ఆలయం వద్ద పుట్టా శ్రీనివాసరావు శ్రీలక్ష్మి దంపతులచే నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఎంఎల్ఎ జోగేశ్వరరావు ప్రారంభించారు.

పంట కాలువలో చెత్త తొలగింపు

ప్రజాశక్తి - కాట్రేనికోన

కుండలేశ్వర పుష్కర ఘాట్ సమీపంలో బొబ్బర్లంక-పల్లంకురు ప్రధాన పంట కాలువలో పేరుకుపోయిన చెత్తను శుక్రవారం తొలగించారు. కొద్ది రోజులుగా పేరుకుపోయిన చెత్తతో పాటు జంతు కళేబరాలు కూడా కాలువలో చిక్కుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లడంతో రైతులు, గ్రామస్తులు, స్నాన ఘట్టంలో స్నానాలు చేయడానికి వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పరిస్థితిని గమనించిన కాట్రేనికోన మండల వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఆకాశం శ్రీనివాస్ వెంటనే స్పందించి, తన ఆధ్వర్యంలో శుక్రవారం చెత్త తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు.

గాయపడిన హెడ్ కానిస్టేబుల్ స్వామికి పరామర్శ

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రమాదంలో గాయపడిన హెడ్‌కానిస్టేబుల్‌ను ఆలమూరు మండలానికి చెందిన న్యాయవాది, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి కప్పల సునీల్ శుక్రవారం పరామర్శించారు. వివరాలు ఇవి.. ఒక కేసు విషయమై హైదరాబాద్ వెళుతుండగా మార్గం మధ్యలో ఈ నెల 26న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆలమూరు ఎస్ఐ అశోక్, కానిస్టేబుల్ బ్లెస్సన్ మృతి చెందిన విషయం విదితమే. వారితో పాటు వెళుతున్న హెడ్ కానిస్టేబుల్ దొంగా సుబ్రహ్మణ్య స్వామి, డ్రైవర్ రమేష్ ఈ ప్రమాదంలో గాయపడ్డారు. గాయపడిన స్వామి అమలాపురం కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. స్వామిని సునీల్ కుమార్ పరామర్శించారు.

లక్ష్యాలు పూర్తి చేసి ప్రథమ శ్రేణిలో నిలపాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

ఉద్యోగులు తమకు ఇచ్చిన లక్ష్యాలు పూర్తి చేసి మండలాన్ని మొదటి శ్రేణిలో నిలపాలని ఎంపిడిఒ జి.భవాని సూచించారు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు అలసత్వము చూపకుండా విధులు నిర్వహించాలన్నారు. ప్రతి అంశం లో మొదటి శ్రేణి లక్ష్యంగా ముందుకు సాగుతూ, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరిస్తామన్నారు. గ్రామాల వారీగా పలు శాఖల పనితీరు పరిశీలించారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ పి.సునీల్ కుమార్, మండల వ్యవసాయాధికారి ఎన్‌వి.సత్యనారాయణ, ఇఒపిఆర్‌డి అడబాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్స్ కిట్ల పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి - కె.గంగవరం

జిల్లా కమ్యూనిటీ మొబైలజషన్ ఆఫీసర్ బివివి.సుబ్రహ్మణ్యం, కోనసీమ జిల్లా అబ్జర్వర్ అబ్దుల ఘని కె.గంగవరం మండలం లో స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ తనిఖీ నిర్వహించారు. దీంతోపాటు కోటిపల్లి హైస్కూల్ లో విద్యార్థులకి యూనిఫామ్ పంపిణీని పరిశీలించారు.. పిల్లలు అందరు బాగ్స్ బెల్ట్స్ యూనిఫామ్, షూస్, నోటుబుక్స్ టెక్ట్స్ బుక్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆలయాల్లో బహిరంగ వేలం నిర్వహణ

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లి గ్రామంలో మందేశ్వర స్వామి దేవస్థానం, శ్రీ వేణు గోపాల స్వామి దేవస్థానం నందు టెండరు కమ్ బహిరంగ వేలంపాటలు నిర్వహించారని సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి డి.సురేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానం తాలూకు 14.71 ఎకరాల భూమికి గత ఏడాది రూ.3.56 లక్షల శిస్తు ఉండగా ఈ ఏడాది రూ.4.44 లక్షల వేలం జరిగిందని, అదనంగా రూ.88 వేల ఆదాయం పెరిగిందన్నారు. యాత్రికులు సామగ్రి భద్రపరచు క్లోక్ రూమ్‌కు అద్దె, వాహనాల పార్కింగ్ నకు లైసెన్సు హక్కునకు గత ఏడాది రూ.1,14,500 ఉండగా ఈ సంవత్సరం రూ.1,60,500 వచ్చిందని, అనగా రూ.46 వేల అధికంగా వచ్చిందన్నారు. ఈ వేలంపాటలకు పర్యవేక్షణాధికారిగా ఎం.రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి, గ్రేడ్-1, ఉప్పలపాటి జానకియమ్మ సత్రం, పొడగట్లపల్లి, మందపల్లి ఎంపిటిసి సభ్యుడు సిద్ధంశెట్టి సత్యనారాయణ, గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

దాడులకు పాల్పడితే చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్‌సి, ఎస్‌టిలపై అన్యాయంగా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు 2025లో రెండో త్రైమాసానికి సంబంధించి కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ ఎస్‌సి, ఎస్‌టి దురాగతాల నివారణ చట్టం అమలుపై ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జెసి టి.నిశాంతి, డిఆర్ఒ రాజకుమారి, ఆర్‌డిఒలు కె.మాధవి, పి శ్రీకర్, డి.అఖిల అడిషనల్ ఎస్‌పి ప్రసాద్ డిఎస్‌పిలు, అధికారులు పాల్గొన్నారు.

పంట కాలువల వెంబడి ఆక్రమణలను గుర్తించాలి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో పంట కాలువలు వెంబడి ఉన్న ఆక్రమణ లను గుర్తించి తొలగింపునకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి సమర్పించాలని జెసి టి.నిశాంతి, జల వనరుల శాఖ ఇంజినీర్లను ఆదే శించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, జలవనల శాఖ ఇంజినీర్లు, మూడు రెవెన్యూ డివిజన్ల అధికా రులతో సమావేశం నిర్వ హించారు. జిల్లాలో జల వనరుల శాఖ పరిధిలో ఉన్న ఆక్రమణలను గుర్తించి వాటి తొలగింపునకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జెసి ఆదేశించారు. ఆక్రమణల మూలంగా ఎదురవుతు న్న ఇబ్బందులను దృష్టి లో ఉంచుకొని తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాల న్నారు. ఆర్‌డిఒలు జలవనరుల శాఖ ఇంజినీర్ల సమన్వ యంతో ఆక్రమణలు తొలగింపుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

తారకం జయంతితో పాల్గొన్న పలు ప్రజాసంఘాల నాయకులు

పోరాట యోధుడు తారకం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు బొజ్జా తారకం అని బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు పెనుమాల సుధీర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో శుక్రవారం పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తారకం 86వ జయంతిని శరత్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, తారకం విగ్రహాలకు చికురుమిల్లి చిరంజీవి, దాసరి సత్యనారాయణ, దేవరపల్లి సూర్యనారాయణ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో సుధీర్, మట్టా వెంకట్రావ్ ప్రసంగించారు. కార్యక్రమంలో కాశీ వీర వెంకట సత్యనారాయణ, నందికి ధనరాజు, వడ్డీ నాగేశ్వరరావు, మిమ్మితి ధర్మరావు, బుడితి బాబు రాజేంద్ర ప్రసాద్, సలగల అప్పారావు, కాశి బాలకృష్ణ, ధనబాబు, తారకం అభిమానులు పాల్గొన్నారు.

వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

రానున్న వరదల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, సమన్వయంతో పనిచేసి వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వరదలు ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలు, ఏర్పాట్లు, తదితర అంశాలపై వివరించారు. కలెక్టర్ ఆదేశాలతో ఈ సమావేశం జరిగినట్లు తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి.రాజేంద్రప్రసాద్, ఎస్ఐ హరీష్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రభుత్వం విద్యాభివద్ధికి కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, డిప్యూటీ కలెక్టర్ జి.మమ్మీ సూచించారు. భీమనపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలను ఆమె శుక్రవారం సందర్శించి పాఠశాలలో హెచ్‌ఎం, నూకల సత్యనారాయణ ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. బడి మానిన పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఐసిడిఎస్‌ను అనుసంధానం చేసుకొని అంగన్‌వాడీ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్నారు. పాఠశాల ల్లో ఆహారం తాగునీరు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల న్నారు. విద్య కోసం ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు ప్రోత్సహకాలను ప్రజలకు వివరించాల న్నారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి నిర్వాహకులకు ఉపాధ్యాయులకు పరిశుభ్రతపై సూచనలు ఇచ్చారు.ఆమె వెంట సమగ్ర శిక్ష బాలిక సంరక్షణ ఎపిఒ,ఎంఎకె భీమారావు ఉన్నారు.

వేధింపులపై కౌన్సిల్ సమావేశంలో ఖండన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బదిలీపై వచ్చే మహిళా ఉద్యోగులను వేధిస్తున్న కౌన్సిలర్ భర్త దుర్మార్గపు చర్యలను నగర పంచాయతీ వైస్ ఛైర్‌పర్సన్ రెడ్డి హేమ సుందరి ఖండించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ కౌన్సిల్ హాలు నందు శుక్రవారం ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. వైస్ ఛైర్మన్ హేమ సుందరి సాధారణ బదిలీల్లో భాగంగా నగర పంచాయతీకి బదిలీపై వచ్చే మహిళా ఉద్యోగులను వేధింపులకు గురి చేస్తున్న కౌన్సిలర్ భర్త దుశ్చర్యలు సభ్య సమాజానికి సిగ్గు చేటని, సంఘటననుఖండిస్తున్నామని అధికార వైసిపి మహిళా కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యురాలు బడుగు శ్రీవాణి కౌన్సిల్‌లో లేవనెత్తారు. దీనిపై ఛైర్మన్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఇటువంటి దురదృష్ట సంఘటనను అందరూ ఖండించాల్సిందేనని, విషయాన్ని ఎంఎల్ఎ దృష్టికి తీసుకువెళ్లి విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేస్తామన్నారు. దీనికి సభ్యులంతా సహకరించాలని కోరారు. వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని గత సమావేశంలో హామీ ఇచ్చిన నేటికీ ఏ ఒక్క వార్డులోనూ శానిటేషన్ చర్యలు చేపట్టకపోవడంపై ఫ్లోర్ లీడర్ బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కమిషనర్ వివరణ ఇస్తూ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బదిలీ కాగా ఇన్‌ఛార్జ్ బాధ్యతలు 6వ సచివాలయం శానిటరీ సెక్రటరీ రాజీవ్‌కు భాధ్యతలు అప్పగించామన్నారు. బడ్జెట్ కొరత ఉందని తెలపగా, దీనిపై ఫ్లోర్ లీడర్ అత్యవసర నిధులు నుంచి కొనుగోలు చేసి శానిటేషన్ నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో తహశీల్దార్ సుభాష్, ఐసిడిఎస్ సిడిపిఒ నిహారిక తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్‌జిఎస్ పనులకు సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం పరిషత్ కార్యాలయం వద్ద 2024-25 లో జరిగిన ఉపాధి హామీ చట్టం పనులకు శుక్రవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. మొత్తం రూ. 12.85 కోట్లతో చేపట్టిన పనులకు ఆయా గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీల వివరాలను ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో చదివి వినిపించారు. డ్వామా పీడీ వి.మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎపిడి ఎ.సత్యనారాయణ, టెక్నికల్ మేనేజర్ కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షునిగా రమేష్ ఎన్నిక

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి డాక్టర్ కెబి.సామ్రాట్ మధు, కో ఇన్‌చార్జి డాన్ సూరి, జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు సవరపు భైరవ మూర్తి సారథ్యంలో ఆకుమర్తి రమేష్‌ను అమలాపురం నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులుగా శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అమలాపురం రూరల్, ఉప్పలగుప్తం మండలం, అల్లవరం మండలం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు, మూడు మండలాలు యువసేన అధ్యక్షులు ఏకాభిప్రాయంతో అమలాపురం నియోజకవర్గం కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఎంఆర్‌పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుమర్తి మోహన్, నియోజకవర్గ యమ్ఎస్‌పి అధ్యక్షుడు మంద రామకష్ణ, అమలాపురం రూరల్ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు చుట్టుగుళ్ళ సత్తిబాబు, ఉప్పలగుప్తం మండలం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు సత్తాల దుర్గారావు, అల్లవరం మండలం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు యార్లగడ్డ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ముమ్మిడివరం: నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తిల్లమ్మ చెరువుపేటలో శుక్రవారం ఖండవల్లి ఏలీయా అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా ఎంఆర్‌పిఎస్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సామ్రాట్ మధు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జూలై 7న జరిగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు.. అనంతరం మండల ఎంఆర్‌పిఎస్ గౌరవ అధ్యక్షుడు మరియు సలహాదారుగా ఖండవల్లి ఎలియా, అధ్యక్షుడిగా లంక వర ప్రసాద్, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడిగా చెట్ల సురేష్, ఎంఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా పెదపూడి రుక్మిణి, ఎంఎంఎస్ మండల అధ్యక్షురాలిగా ముమ్మిడివరపు వరలక్ష్మి, ఎంవైఎస్ యువసేన మండల అధ్యక్షుడిగా అయినవిల్లి వీరభద్రం, సత్తాల వంశీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సత్తిరాజుకు డాక్టర్ శ్రీకాంత్ పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న మాజీ సహకార సొసైటీ అధ్యక్షులు శిరంగు సత్తిరాజును అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ పరామర్శించారు. భీమనపల్లి పంచాయతీ సూదాపాలెం లోని సత్తిరాజు నివాసంలో శుక్రవారం సత్తిరాజును డాక్టర్ శ్రీకాంత్ పరామర్శించారు. ఆయన వెంట పరామర్శించిన వానిలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు జిన్నూరి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

దస్తావేజు పోయినది

నా క్లయింటు **యరనాగుల శ్రీహరి,** S/o. ధర్మరాజు, డో.నెం. 24-12-154, 0/8 Lane, నల్లచెరువు, గుంటూరు జిల్లా వారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం,

నా క్లయింటు మరియు వారి కుటుంబ సభ్యుల యొక్క **ఒరిజినల్ క్రయ దస్తావేజు నెం. 4853/1955, Dt. 7-12-1955,** రాజమండ్రి సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన దస్తావేజు **ది. 10-6-2025వ** తేదీన నా క్లయింటు తన యొక్క ఆస్తిని చూడటానికి వచ్చి తిరిగి వెళ్ళుచుండగా రాజమండ్రి ప్రకాష్‌నగర్ సెంటర్‌లో పడిపోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. కనుక పై తెలిపిన దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియపర్చవల సిందిగా కోరుచున్నాము.

బి.ప్రభాకరరావు
అడ్వకేట్
డో.నెం. 44-17-17/1
అన్నపూర్ణమ్మపేట, రాజమండ్రి
సెల్: 9440916878

కోర్టు నోటీసు

మహారాజశ్రీ గౌరవ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No.319/2024 IN O.S.No. 200/2024

BETWEEN:

పడాల సత్యనారాయణ రెడ్డి, S/o. మునిరెడ్డి, టీచర్, R/o. D.No. 5-105/A, పందలపాక గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా,

...వాది **(PLAINTIFF/PETITIONER)**

AND

1. సిరిపరపు సురేష్ కుమార్, S/O. లేట్ అప్పారావు, బిజినెస్ R/o. D.No. 4-118, కొమరిపాలెం గ్రామం,. బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
2. సిరిపరపు ప్రసన్న లక్ష్మి, W/o. సురేష్ కుమార్, గృహిణి, R/O. D.No. 4-118, కొమరిపాలెం గ్రామం, బిక్కవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.

...ప్రతివాదులు (DEFENDANTS/RESPONDENTS)

పై నెంబర్ దావాలో వాది/పిటిషనర్ మహారాజశ్రీ గౌరవ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి, వారి కోర్టు లో వాది గామీ పై సివిల్ సూట్ I.A.No.319/2024 IN O.S. No. 200 / 2024 దావా/వాద్యం దాఖల్ చేసియున్నారు. సదరు వాద్యం లో కోర్ట్ వారు పైన వివరించిన చిరునామాకు అనేక పర్యాయములు పోస్ట్ ద్వారాను కోర్టు ద్వారాను సమన్లు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా కోర్టు సమన్లు తీసుకోకుండా తప్పించుకోనుచునారు. కావునా మీరు **ది. గం॥ 11-07-2025 సం॥ ఉదయం గం॥ 10.30 ని॥లకు** సదరు పైన వివరించిన కోర్టు నందు మీరు స్వయంగా గాని లేదా మీ లాయరు గారి ద్వారా గాని హాజరు కావలెను లేని యెడల కోర్టు వారు మీ పరోక్షంగ వాద్యం తిర్మానించదరు.

(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

జె.నాగేశ్వరరావు
అనపర్తి వాది తరుపు న్యాయవాదులు
తేది. 26-06-2025 సెల్: 8074054030

In the Court of the Prl. Senior Civil Judge at Rajamahendravaram
I.P. No. 15/2025
In the Court of the Vacation Civil Judge, Rajamahendravaram
I.P. No. 2/2025

Between:

Chintala Rajesh, S/o. Rangarao, aged 41 years, R/o. Flat No. 102, D.No. 72-10-17, Sprint Ananya Apartments, Lalacheruvu, Subbarao nagar, Rajamahendravaram Urban, E.G.Dist., - 533101. ***...Petitioner***

AND

1. The Aditya Birla Capital, rep. by its Credit Manager, Rowthumansion, Danavaipeta, Rajahmundry - 533103, E.G.Dist.,
2. The (Flexloans) Epimoney Private Limited, rep. by its Credit Manager, Office Address: 7th Floor, South Annexe, Tower 2, One World Centre, 841, Senapati Bapat Marg, Lower Parel, Mumbai - 400013.
3. Piramal Capital & Housing Finance Limited, rep. by its Credit Manager (PCHF4, 1674P, Surya Prime 36, 10/25/1 & 36/12, stadium Rd, Near Sabbarapu Street, Innespeta, Rajamahendravaram, Andhra Pradesh 533101.
4. Tata Capital Housing Finance Limited, rep. by its Credit Manager, Door No. 86-1-9, 2nd Floor, B Square, Plot No. 36, J.N.Road, Rajahmundry 533101.
5. IIFL Finance Limited, rep. by its Credit Manager, Door No. 46-9-2, 2nd Floor, Bypass Road, Jampeta, Rajahmundry - 533103.
6. The Bajaj Finserv, rep. by its Credit Manager, Beside of Canara Bank, Innespeta Branch, Innespeta, Routhu Mansion, beside land, Rajahmundry - 533101.
7. The In-charge, Credit Card Division, HDFC bank, D.No. 73-133/1, AVA Road, Rajahmundry 533101.
8. Sr Mohammad Abdul Sattar, S/o. Mohammad Hazi Abdul Waheb, aged 41, D.No. 3-95, Near Sivalayam temple, Nidamarru Mandalam, Kovvidi, W.G.Dist.,
9. Smt. Koosetti Lakshmi, W/o. Ramayya, aged 39, D.No. 72-40-2, Narayanapuram, Lalacheruvu, Rajamahendravaram - 533101.
10. Smt. Rongala Rajeswari, W/o. Ravikiran, aged 35, D.No. 72-38-4, Near Narayanapuram Park, Lalacheruvu, Rajamahendravaram - 533101.
11. Darapureddy Anand Kumar, S/o. Nageswara Rao, Aged 39, D.No. 6-2-129/5, Flat No. 203, 2nd Floor, Pawan Teja Residency, Surya College Road, Jangareddygudem - 534447.
12. Darapureddy Narendrababu, S/o. Nageswara Rao, aged 37, D.No. 6-2-129/5, Flat No. 203, 2nd Floor, Pawan Teja Residency, Surya College Road, Jangareddygudem - 534447.

...Respondents

పై గ్రంధములో పిటీషనరు/ డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 10-7-2025వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరుకు తెలియపర్చడమైనది.

పి.నటరాజేశ్వరరావు
శ్రీమతి పి.రజిని
రాజమండ్రి అడ్వకేట్స్, రాజమండ్రి
27-6-2025 సెల్: 8886640023